గుంటూరు పశ్చిమ

ధర వరలు

కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలో రూ.లో): టమాట 11, వంగ 24, బెండ 17, పచ్చి మిర్చి 29, కాకర 30, దీర 30, కాలీఫ్లవర్ 20, క్యాబేజి 16, క్యారెట్ 27, దొండ 27, బంగాళదుంప 20, ఉల్లిపాయలు 22, గోరుచిక్కుళ్లు 22, దోస 17 సొర 14, పొట్ల 24, అరటి 10, పెద్ద చిక్కుళ్లు 40, చామదుంప 27, బీట్‌రూట్ 27, మునగ 15, కీరదోసకాయ 40, బీన్స్ 75, క్యాప్సికమ్ 50, కొత్తిమీర 20, ఆకుకూరలు 10, నిమ్మకాయలు 60, అల్లం 70, వెల్లుల్లి 135. - న్యూస్‌టుడే, పట్టాభిపురం

24న సీపీఐ ఆందోళన

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: అర్హులైన పేదలకు ఇళ్ల, ఇళ్ల స్థలాలు, సాగు భూమి సాధన కోసం ఈ నెల 24న సీపీఐ రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్, తహసీల్దార్ల కార్యాలయాల వద్ద నిర్వహించనున్న ఆందోళనను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి పిలుపునిచ్చారు. శనివారం కొత్తపేటలోని కార్యాలయంలో గోడప్రతులు ఆవిష్కరించారు. ఆరుణ్‌కుమార్, తిరుపతయ్య, హనుమంతరావు, సత్యనారాయణ, శివ, శంకరరావు, ఈశ్వరరావు, శివాజీ పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ వయసు పెంపుపై హర్షం

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: గురుకుల సొసైటీ పరిధిలోని ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ వయసును పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై నోబుల్ టీచర్స్ ఆసోసియేషన్ (ఎన్‌టీఎ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. హైమారావు హర్షం వ్యక్తం చేశారు. ఏపీ ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకాగా గురుకుల ఉపాధ్యాయులకు ఇదే నెలాఖరున వర్తించజేసేందుకు చర్యలు తీసుకున్నారని తెలిపారు. త్వరలోనే దీనికి సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వనుందన్నారు.

ముంపు కష్టాలు తీరేదెన్నడు..?

ఏడేనిమిది నెలలుగా జనం ఇబ్బందులు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ అధికారుల నిర్లక్ష్యం.. గుత్తేదారు అలసత్వం.. వెరసి చంద్రమౌళినగర్, లక్ష్మీపురం ప్రాంతాల వాసులు ఏడేనిమిది నెలలుగా అష్టకష్టాలు పడుతున్నారు. పైడు కాల్వలు నిర్మించి రోడ్డు అభివృద్ధి చేయకుండా వదిలేయడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని స్థానికులు విమర్శిస్తున్నారు. ఆసలు ఆ కాల్వలు నిర్మించకపోయినా ఈ కష్టాలు ఉండేవి కావంటున్నారు. ● మాజీ ఎంపీ రాయపాటి సాంబశివరావు ఇంటి ఎదురుగా రహదారి అటు చంద్రమౌళినగర్, ఇటు లక్ష్మీపురం ప్రాంతాల పరిధిలోకి వస్తుంది. గత ఏడాది ఈ ప్రాంతంలో పైడు కాలువలతో పాటు రోడ్డు అభివృద్ధి చేయాలని సంకల్పించారు. అయితే కాలువల నిర్మాణానికి అంచనాలు రూపొందించి టెండర్లు ఖరారు చేశారు. గతేడాది ఆగస్టులో తొలుత పైడు కాలువలు నిర్మించారు. రోడ్డు అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేయకుండా జాప్యం చేశారు. ఫలితంగా రోడ్డు అభివృద్ధి ఆగిపోయి మరిచారు. ఇప్పటి వరకు ఎన్నోసార్లు స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఆతీగీతి లేదు.

చంద్రమౌళినగర్ ఒకటో లైనులో తటాకంలా రహదారి

కాలువలు ఎత్తుగా.. రోడ్డు వల్లంగా: కాలువలు ఎత్తుగా ఉండటం.. రోడ్డు పల్లంగా ఉండటంతో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆ రహదారి తటాకాన్ని తలపిస్తోంది. ఇళ్లల్లో నుంచి బయటకు అడుగు పెట్టాలన్నా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పైడు కాలువలు నిర్మించేందుకుంటూ.. మెట్టు, కాల్వ వెళ్లేందుకు ఉన్న స్థాంపులు పగలగొట్టారు. పారిశుద్ధ్య సిబ్బంది కాలువల్లో పూడిక తొలగించకపోవడంతో మురుగునీరు నిలిచిపోయి దోమలు ప్రజలుబయన్నారుయని ఆ ప్రాంతీయులు వాపోయున్నారు.

● రోడ్డు నిర్మించాక మెట్టు, స్థాంపులు ఏర్పాటు చేసుకుంటామని, అప్రమేయరక్ష కాలువ నిర్మాణం చెప్పలు పెట్టుకుని రాజకీయాలు సాగిస్తున్నారు. వర్షం పడ్డ ప్రతిసారీ మోటార్లు పెట్టి నీటిని వెలుపలకు తరలించుకోవాల్సిన దుస్థితి దాపురించిందని స్థానికులు విమర్శిస్తున్నారు. ● రోడ్డు అభివృద్ధి చేయమని ఆ ప్రాంతవాసులు పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఆతీగతీ లేదు. శనివారం కురిసిన వర్షానికి మళ్లీ ఆ రహదారి తటాకంలా తయారైంది. క్రమం తప్పకుండా పన్నులు చెల్లిస్తున్నా మాకు ఈ ఇబ్బందులు ఎమిటో అర్థం కావడంలేదని ఓ వైద్యురాలు వాపోయారు. ● తరాత చేపట్టిన రహదారులన్నీ అభివృద్ధి చేసి మా రహదారిని అభివృద్ధి చేయకుండా వదిలేశారని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా జీఎంసీ ఉన్నతాధికారులు స్పందించి త్వరితగతిన రహదారి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంతీయులు కోరుతున్నారు.

ఉదయం ఉక్కపోత.. సాయంత్రం వాన

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: అకాల వర్షంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నానికి ఎండ తీవ్రమై ఉక్కపోత పోసింది. సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారిపోయి తడురుగులుతో వర్షం కురిసింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సి వచ్చింది. జిల్లాలో శుక్రవారం ఉదయం నుంచి శనివారం ఉదయం వరకు పెదనందిపాడు 28.2 మి.మీ.మీ, కాకుమాను 22.4, పొన్నూరు 2.6 మి.మీ వర్షపాతం నమోదైంది.

నగరవాసులకు తప్పని ఇబ్బందులు: గుంటూరులో శనివారం కురిసిన వర్షంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రంజాన్ పండగ నెలపదినం కావడంతో కానీపు బయటకు వచ్చిన వారు అకాల వర్షంతో ఇబ్బందులు పడాల్సి వచ్చింది. సుమారు అరగంటకు పైగా కురిసిన వర్షంతో ప్రజలు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ప్రధాన రహదారులు, మూడు వంతెనల వద్ద మురుగు నీరు చేరింది. కాలువల్లోని వ్యర్థాలన్నీ రోడ్డుపైకి కొట్టుకురావడంతో పాదచారులు నడిచే సమయంలో వ్యర్థాలను దాటుకుని వెళ్లేందుకు అసౌకర్యానికి గురయ్యారు.

నాలుగు గ్యాస్ సిలిండర్ల స్వాధీనం

నెహ్రూనగర్: నగరంలోని హోటళ్లలో శనివారం విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేశారు. గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తున్నవారిపై జేసులు నమోదు చేశారు. నాలుగు సిలిండర్లు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని పలు గ్యాస్ ఏజెన్సీలకు చెందిన గోదాముల్లో తనిఖీలు చేసి రికార్డులు పరిశీలించారు. ఎటువంటి వ్యత్యాసాలు లేవని పేర్కొన్నారు.

బిల్డింగ్ అద్దెకు కావలెను

మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థకు కాలేజ్ మరియు హాస్టల్ నడుపుకొనుటకు READY to OCCUPATION స్థితి కలిగిన బిల్డింగ్ అద్దెకు కావలెను.

(15,000 to 20,000 Square feet)
Areas: Shyamalanagar, NGO's Colony, Palakaluru, Palakaluru Road, Gujjanagundla, SVN Colony

సంప్రదించండి : 9248733353

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80086 22566, 97042 53525, 80085 74897

వ్యర్థాల తొలగింపు: కన్నావారితోట ప్రధాన వీధులోని చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శనిటరీ ఇన్‌స్పెక్టర్ ఆంగడి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన సిబ్బందిని పంపి చెత్త, వ్యర్థాలను తొలగించారు.

కాలువల్లో పూడికతీత: ఆరండల్‌పేట ప్రధాన వీధుల్లోని కాలువల్లో మురుగు పేరుకుపోయి పారుదలకు ఆటంకం ఏర్పడింది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శనిటరీ ఇన్‌స్పెక్టర్ మనోహర్ దృష్టికి తీసుకెళ్లాం. ఆయన సిబ్బందిని పంపి కాలువల్లో పూడిక తీయించారు. **-న్యూస్‌టుడే, నగరంపాలెం**

కాలువలో వ్యర్థాలు.. దుర్వాసనతో ఇక్కట్లు

జీటీ రోడ్డులోని పునీత ఆంతోని పుణ్యక్షేత్రం చర్చి దగ్గర కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు పారుదల లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ మందిరంలో ప్రార్థనలకు అధిక సంఖ్యలో ప్రజలు వస్తుంటారు. కాలువల్లో చెత్త నిలిచిపోయి మురుగు ముందుకు కదలకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. దీనివల్ల దోమల బెడద ఎక్కువైందని స్థానికులు పేర్కొంటున్నారు.
- న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం

ఆధ్యాత్మికత, నియమనిష్టలకు ప్రతీక రంజాన్

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ఆధ్యాత్మికత, నియమనిష్టలకు ప్రతీక.. రంజాన్ అని ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. నగరంలోని క్వాలిస్ కార్యాలయంలో తెదేపా మైనార్టీ సెల్ నాయకులు శనివారం ఆమకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించడం ద్వారా ఆత్మశుద్ధిని పొందుతూ.. సమాజంలో సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడమే రంజాన్ ప్రత్యేకత అని వివరించారు. పవిత్ర నెల మనకు త్యాగం, సహనం, దానధర్మాలు వంటి గొప్ప విలువల్ని గుర్తు చేస్తుందన్నారు.

ఎమ్మెల్యే మాధవికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తున్న తెదేపా మైనార్టీ సెల్ నాయకులు

కూటమి ప్రభుత్వం మతసామరస్యానికి ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతి కోసం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో తెదేపా మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ దినబాజి, అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ షేక్ జాదర్‌బుడే, మైనార్టీ సెల్ నాయకులు మీరావలి, పఠాన్ ఆస్మా, రహీం తదితరులు పాల్గొన్నారు. నగరపాలెంలోని ఈద్గా వద్ద ముస్లింలకు శ్రీప్రమర టౌన్ షిప్స్ అధినేత గళ్లా రామప్రదంరావు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

అమృతమూర్తికి అశ్రుతాంజలి

జననం 10-07-1931 మరణం 13-03-2026

కీ.శే. శ్రీ బొమ్మిడాల భానుమూర్తి గారు
ఫౌండర్ & చైర్మన్, BBM గ్రూప్

క్రమశిక్షణ, ఉన్నత విలువలు కలిగి అంకితభావంతో పారిశ్రామిక రంగంలో అంచలంచెలుగా ఎదిగి ఎంతో మందికి జీవనోపాధి కల్పించి వారి కుటుంబాలలో వెలుగులు నింపిన మహనీయులు, మాకు అత్యంత పూజ్యులు, దైవసమానులైన శ్రీ బొమ్మిడాల భానుమూర్తి గారి మరణానికి చింతిస్తూ, వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ.. వారి కుటుంబసభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

NAMAYUGA ADS

కొప్పరావూరి రమేష్‌బాబు - సుభాషిణి
కొప్పరావూరి మల్లిక్
కొప్పరావూరి ఆగ్రో ప్రొడక్ట్స్, గుంటూరు.

రోటరీ క్లబ్ సెంటీనియల్ మ్యూజికల్ నైట్ 4న

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: అరుదైన వ్యాధులతో బాధపడుతున్న వారికి సాయం అందించేందుకు అమరావతి రేర్ డీసీజ్ ఆర్గనైజేషన్‌కు మద్దతుగా మ్యూజికల్ నైట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెంటీనియల్, మూన్ మ్యూజికల్స్ హైదరాబాద్ సంస్థ సభ్యులు తెలిపారు. ఆరండల్‌పేటలోని ఓ సమావేశ మందిరంలో మ్యూజికల్ నైట్ పోస్టర్లను శనివారం సాయంత్రం ఆవిష్కరించారు. సభ్యులు మాట్లాడుతూ ఏప్రిల్ 4న సాయంత్రం 5 గంటలకు గుంటూరు వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఈ కార్యక్రమం జరుగుతుందని, వాసు, గౌరీశంకర్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమ పోస్టరును ఆవిష్కరిస్తున్న సంస్థ సభ్యులు

కార్యక్రమంలో పాడుతూ తీయగా గాయకులు రసూల్ బాబు, ప్రవీణ్‌కుమార్, మావన్ కుమార్, మల్లిక్, సత్యభామ స్వాతి, శైలజ, జ్యోతి పాల్గొంటారని వివరించారు. పలు సంస్థలు ఈ కార్యక్రమానికి స్పాన్సర్షిప్ వ్యవహరిస్తున్నాయన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అధ్యక్షుడు డాక్టర్ వీర ఆతుమారి, కార్యదర్శి సందీప్‌కుమార్ చారేరా, కోశాధికారి మురళీకృష్ణ, సభ్యులు రాధాకృష్ణ, నవీన్ చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

సెలవుల్లో చదువు... పైమెట్టుకు సాధన

న్యూస్‌టుడే – నగరపాలక సంస్థ

విద్యార్థులు తమ ఆసక్తిని బట్టే...

వచ్చే విద్యా సంవత్సరంలో పదో తరగతిలోకి ప్రవేశించనున్న ప్రస్తుత తొమ్మిదో తరగతి విద్యార్థులకు ఈ వేసవి సెలవుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించేందుకు విద్యాశాఖ చర్యలు తీసుకుంటోంది. వచ్చే ఏడాది పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు వారు వేసవి సెలవుల్లో వేరే వ్యాపకాల జోలికి పోకుండా చదువుపైనే దృష్టి కేంద్రీకరించేలా ఈ ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు మూడు గంటలు మాత్రమే రోజుకు ఒకటి, రెండు సబ్జెక్టుల్లో బోధన చేసేలా షెడ్యూల్ రూపొందించనున్నారు. గత పరీక్షల్లో వచ్చిన ముఖ్యమైన ప్రశ్నలు, ప్రతి సబ్జెక్టులో ముఖ్యమైన అంశాలను విద్యార్థులకు ముందుగానే అవగాహన కల్పిస్తారు. ప్రత్యేక తరగతులకు సంబంధించి తమ సహకారం ఉంటుందని సబ్జెక్టు ఉపాధ్యాయులు అప్పటికే తమ అంగీకారం తెలియజేశారు.



తరగతిలో చదువుకుంటున్న విద్యార్థులు

ఈ శిక్షణ తరగతులకు హాజరు కావాలని విద్యార్థుల నుంచి ఎటువంటి ఒత్తిడి ఉండదు. విద్యార్థులు తమ ఆసక్తిని బట్టే వేసవి ప్రత్యేక తరగతులకు హాజరుకావచ్చు. ఈ శిక్షణకు వచ్చే వారికి మధ్యలో ఖాళీ సమయాల్లో అల్పాహారం కూడా ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం స్థానికంగా ముందుకొచ్చే దాతల సహకారం తీసుకోనున్నారు. పదోతరగతి సిలబస్‌లోని అన్ని అంశాలను విద్యార్థులు ముందు నుంచే నేర్చుకోవడం వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందని విద్యాశాఖాధికారులు బావిస్తున్నారు. పరీక్ష సమయానికి ఎక్కువ సార్లు పునశ్చరణకు వీలు కలిగి విద్యార్థులు తమ అసక్తిని బట్టే వేసవి ప్రత్యేక తరగతులకు హాజరుకావయని చెబుతున్నారు. కేవలం సబ్జెక్టు పైనే దృష్టి పెట్టడం కాకుండా విద్యార్థుల చేతిరాతను మెరుగుపరిచేందుకు కాలిగ్రఫీ నిపుణులతో విద్యార్థులకు వైవిధ్యాలు సాధన చేయించనున్నారు. దీని ద్వారా వారి చేతి రాత మెరుగవుతుంది. ఉపాధ్యాయులు కూడా సహకరించేందుకు ముందుకు వచ్చినందున వేసవి సెలవుల సమయంలో ఆహ్లాదకరిత వాతావరణంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు.

లాడ్జిలు, హోటళ్లలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా పలు లాడ్జిలు, హోటళ్లు, డార్మిటరీలలో శనివారం పోలీసులు ఆకస్మికంగా తనిఖీలు చేశారు. గదులోల్లో ఉన్నవారి గుర్తింపుకార్డులు పరిశీలించారు. అనుమానాస్పద వ్యక్తులను ఎక్కడి నుంచి వచ్చారు? ఎందుకు వచ్చారని ప్రశ్నించారు. వారి వివరాలను రికార్డులలో నమోదు చేశారా లేదా అని తనిఖీ చేశారు. గంజాయి, మత్తు పదార్థాల వినియోగం, సరఫరాపై తనిఖీలు చేశారు. నిర్వాహకులతో మాట్లాడుతూ ఆసాంఘిక కార్యకలాపాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్థిక దిగిన వారి గుర్తింపుకార్డులు సేకరించి రికార్డుల్లో నమోదు చేయాలని, నిమా నేత్రాలు ఏర్పాటు చేసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు.

NOTICE
IN THE COURT OF III ADDL. DISTRICT JUDGE : GUNTUR
I.A.No. 195/2024 in O.S.No.73/2016
Between :
Chava Narendra Kumar (Died) & 3 Others ...Petitioners
and
Amirineni Venkateswarlu and Others ...Respondents
To
R-1: Amirineni Venkateswarlu, S/o. Kotaiah, R/o.Quarter No.C441, K.C.P. New Colony, Mareda, Guntur District.
R-2: Maddimadugu Jeevan Kumar, S/o. Laxmaiah, R/o.Advytha Residency, Flat No.402, 3rd Lane. SVN Colony, Guntur.
పై సెంబంధ దావాలో వాదారి డిక్రీలో తీయబడిన ప్రేయర్ కాపాలా చేయగా పేర్కొనబడిన ప్రాంతంలో, అయిన మీకు పై కోర్టు వారి ఇంప్ పోర్టులు చదువుకొనగల మీద తీసుకొనుక కాలయావధి యియబడుచుండు మీకు నోటీసును పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయనది D.30-03-2026కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉదయం గం. 10-30 వి.లకు పై కోర్టు వారి యందుకు మీరు స్వయంగా గాని లేదా మీ ప్లీడరు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమందు విచారణ జరిపి తీర్పొందబడును.
వాయిదా తేదీ: 30-03-2026
కె.వసంత్ కుమార్, యమ్.స్సాంతి, యమ్.ఆదుతుకుమార్
బిలేకునుడు తరపు అడ్వకేట్స్,
గుంటూరు. ఫోన్: 9246143666

NOTICE
IN THE COURT OF III ADDL. DISTRICT JUDGE : GUNTUR
I.A.No. 196/2024 in O.S.No.73/2016
Between :
Chava Narendra Kumar (Died) & 3 Others ...Petitioners
and
Amirineni Venkateswarlu and Others ...Respondents
To
R-1: Amirineni Venkateswarlu, S/o. Kotaiah, R/o.Quarter No.C441, K.C.P. New Colony, Mareda, Guntur District.
R-2: Maddimadugu Jeevan Kumar, S/o. Laxmaiah, R/o.Advytha Residency, Flat No.402, 3rd Lane. SVN Colony, Guntur.
పై సెంబంధ దావాలో వాదారి డిక్రీలో తీయబడిన 315 రోజుల అదనపుగా ప్రేయర్ కాపాలా చేయగా పేర్కొనబడిన ప్రాంతంలో, అయిన మీకు పై కోర్టు వారి నుంచి నోటీసులు చదువుకొనగల మీద తీసుకొనుక కాలయావధి యియబడుచుండు మీకు నోటీసును పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయనది D.30-03-2026కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉదయం గం. 10-30 వి.లకు పై కోర్టు వారి యందుకు మీరు స్వయంగా గాని లేదా మీ ప్లీడరు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమందు విచారణ జరిపి తీర్పొందబడును.
వాయిదా తేదీ: 30-03-2026
కె.వసంత్ కుమార్, యమ్.స్సాంతి, యమ్.ఆదుతుకుమార్
బిలేకునుడు తరపు అడ్వకేట్స్,
గుంటూరు. ఫోన్: 9246143666

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
SMEC బ్రాంచ్, డి నెం.6-17-24, అరందలిపేట 18/1, రామ్స్ ప్రీమియం కాప్సూల్స్, గుంటూరు, గుంటూరు జిల్లా-522002.

ఇ-వేలం ద్వారా వాహనం అమ్మకం

ఈ దిగువ ఎదరేర్కొలంబిన వాహనాలను మా బ్యాంకు నుంచి వాహనాన్ని కొనుగోలు నిమిత్తం లోను సౌకర్యమును పొందియున్నారు. బ్యాంకుకు తెల్పియవలసిన వాయిదాలను చెల్లించనందున బ్యాంకుకు వారు వారసులమని చెప్పుకొని "యూనాక్ట్ స్టిక్" లో వారసులను టోన్ కాలాకు ఇచ్చిన బకాయి రాబట్టు నిమిత్తం, వన్టి మరియు పరిధి ఇచ్చిలు రాబట్టుకొనుటకు ఆక్షన్ చేయుటకు అక్కర్చించబడుచున్నది.

ఋణగ్రహీత పేరు & భాతా నెం.	కలర్ & మోడల్	వాహనము నెం.	రిజర్వు ధర & భరావత్తు
M/s. అక్షయ ట్రావెల్స్ ప్రొపరైటర్ మీనాక్షమ్మగారు నివసుకు పత్రికి, డి నెం.7-6-168, 3/3, సంతపేట్ వన్ రోడ్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002. ఆకౌంట్ నెం. 42907141112	Honda Car Amaze Rde VX MT - 2024	AP 39 UV 9933	రూ. 5,50,000/- రూ. 55,000/-

ఇ-వేలం తేదీ మరియు సమయం: 30.03.2026 సమయం ఉ॥ 10.00 గం.ల నుండి సా॥ 04.00 గం. వరకు
బిడ్డ్ సమర్పించుటకు ఆఖరు తేది & సమయం: 30.03.2026, మ॥ 12.00 గం.ల వరకు
ఇ.ఎమ్.డి మొత్తము: బిడ్డర్ వారి ఆఫర్ ధరలపు రూ. 10,000/- అకో గుర్తింపు ఆధార్/పాన్ కార్డ్‌లతో హాజరుకావలసిన.
సమయ నియమాలు: (1) రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వారసులు అమ్మబడును. (2) సెలబుమన్నవెంట వారసులు కంగీకరించిన అమ్మకపు ధర మేరకు కొలాలోన్ రద్దయినట్లు. కట్టిలని పక్షంలో వెంటనే కోర్టు తీర్పుతో ఇచ్చిన ధరకు సెల్లుబడిన వారిపై పెట్టబడును కోర్టువ్యయం. (3) వేలం వాహనాలు వేయబడు, రద్దు చేయబడు బ్యాంకు వారికి అధికారం కలదు. (4) మి.33.03.2026 నుండి 29.03.2026 జు॥ 10 గం.ల నుండి సా॥ 4 గం.ల వరకు వారసులు కనిపించగలరు. కాని రుణ్ కొరకు సంప్రదించవలసిన నెంబర్: ఫోన్ నెంబర్: 97847 48678 & 08255 238347 : 93475 44585.
(6) ఇతర వివరములకు అథీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SMEC బ్రాంచ్, డి.నెం. 6-17-24, అరందలిపేట 18/1, రామ్స్ ప్రీమియం కాప్సూల్స్, గుంటూరు, గుంటూరు జిల్లా-522002 నుండు మరియు ఇ-మెయిల్ కొరకు M/s FSB Alliance, https://www.bankinel.com, హెల్పర్ నెం.8291220220 నుండు సంప్రదించవచ్చును. ధరావత్తు చెల్లించు బ్యాంకు ఖాతా వివరాలు: Parking A/c with INB.

తేది : 20.03.2026
స్థలం : గుంటూరు
సం/- అథీకృత అధికారి
SBI, SMEC బ్రాంచ్

వైభవంగా వార్షిక వేడుకలు ప్రారంభం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: గాయత్రి మహిళా సంగీత సన్నుదలి వార్షికోత్సవాలు బృందావన్ గార్డెన్స్ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో అన్నమయ్య కళావేదికపై శనివారం రాత్రి ప్రారంభమయ్యాయి. తొలి నాటి కార్యక్రమాల్లో భాగంగా చెన్నై నుంచి వచ్చిన పాలమూట్ ఆర్.రాంప్రసాద్ శర్మీయ సంగీత గాత్ర కచేరి జరిగింది. త్యాగరాజ కృతులతో పాటు పలువురు వాగ్గేయకారుల కీర్తనలను శ్రావ్యంగా గానం చేశారు. తిరుచ్చిరై కార్తిక్, బుర్రా శ్రీరామ్, మార్నూరు హరిబాబు వాడ్య సహకారం అందించారు. తొలుత కార్యక్రమాలను నరాల చిరిత్ర నిపుణురాలు ఎస్.ఎన్.హరిత, ఆలయ పాలకమండలి అధ్యక్షుడు సీహెచ్.మస్తాన్రయ్య, సహకార కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతి వెలిగించి కార్యక్రమాలు ప్రారంభించారు. గాయత్రీ మహిళా సంగీత సన్నుదలి ప్రధాన కార్యదర్శి ఎంబై శేషారావు, ఉపాధ్యక్షురాలు రాజరాజేశ్వరి, పాటిబండ లలిత, కార్యదర్శి ఏవీ మంగాదేవి, కోశాధికారి మాధవ పెద్ది విజయలక్ష్మి తదితరులు కళాకారులను, అతిథులను సత్కరించారు.

పాలమూట్ ఆర్.రాంప్రసాద్ గానాలాపన

అమృతమూర్తికి అశ్రుతాంజలి

జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్య చ। తస్మాదపరిహార్యేఽర్థే న త్వం శోచితుమర్హసి॥

జననం : 9-8-1946
మరణం : 10-3-2026

కీ॥శే॥ శ్రీ వెలువోలు రామమోహనరావు గారు

నిరాడంబరానికీ, సౌహార్దయానికీ నిలువెత్తు రూపం మీరు. మీ దృఢ సంకల్పం, కార్యదక్షత మాకు ఆదర్శనీయం. మీ ఆలోచనా దృక్పథం మాకు స్ఫూర్తిదాయకం. మీరు చూపిన ప్రేమ, అవ్యాయతామరగాలు మా హృదయాలలో సదా పదిలం. మమ్ములను ఉన్నతులుగా తీర్చిదిద్దిన మీరు భౌతికముగా మా నుండి దూరమైనా...మీ అనురాగ స్మృతులను ఎన్నటికీ మరువలేము.
మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ... బాధాతప్త హృదయాలతో అంజలి ఘటిస్తున్నాము.

భార్య : వెలువోలు సరోజిని (బేబి)

కుమారుడు-కోడలు : వెలువోలు శ్రీధర్‌బాబు - సుమలత
మనుమలు : వెలువోలు రాజీవ్‌కృష్ణ-ఉమామహేశ్వరి, డా॥ వెలువోలు మోహన్‌కృష్ణ

కుమార్తె-అల్లుడు : గడ్డిపాటి ఉమారాణి - శ్రీనివాసరావు (వాసు)
మనుమరాళ్ళు : డా॥ గడ్డిపాటి బిందులక్ష్మి, గడ్డిపాటి లిఖిత

ARTS 'N' ADDS 94402 60172

SS Pharma * Sri Pharma * SS Corporation

పెద్దకర్మ : ది.22-3-2026 ఆదివారం ఉ॥ 11 గంటలకు, సిద్ధార్థ గార్డెన్స్, చంద్రమౌళినగర్, రింగ్‌రోడ్, గుంటూరు నందు జరుగును. కావున తెలియపరచడమైనది.

(c) eenadu